# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయండి

- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు



మంచిర్యాలటౌన్ : పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 20: తొమ్మిదిన్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. సోమవారం మంచిర్యాలలోని జన్మభూమినగర్‌లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాలలో ప్రశాంతతను కాపాడడమే తన లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే పోలీసులను చుట్టూ పెట్టుకుని భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, పత్తాలాట క్లబ్‌లు, గుండాయిజం, రౌడీయిజం చేసే వారని, ఇక అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే ఎలా ఉంటుందో మీరే ఊహించుకోవాలని కోరారు. బ్యాంకులకు వందల కోట్ల రూపాయలు అప్పుగా ఉన్న ఆయన ఎమ్మెల్యే అయితే ఏం చేస్తాడో ఇక ప్రజలే ఆలోచించుకుని సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉండి మంచిర్యాలలో భూదాన భూమి, మార్కెట్ యార్డు భూమి, బాలుర పాఠశాల మైదానాలను కాపాడానని పేర్కొన్నారు. ఒకవేళ అధికారంలో పీఎస్ఆర్ ఉంటే మంచిర్యాల అన్యాక్రాంతం అయ్యేదని, అలజడి సృష్టించేవారని అన్నారు. మంచిర్యాలతో పాటు రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నా మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని,ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ చైతన్యరెడ్డి, ఐసీడీఎస్ మాజీ ఆర్గనైజర్ అతి సరోజ, బీఆర్ఎస్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, రమేశ్‌రావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లి : చింతపెల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

**కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**

మంచిర్యాల పట్టణంలోని 32వ వార్డు రాంనగర్‌కు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వార్డు కౌన్సిలర్ గాదెసత్యం ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 50 మందికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తామంతా పార్టీలోకి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు గెలుపుకోసం కృషిచేస్తామని వారంతా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు గరిగంటి సరోజ, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల టౌన్ : ప్రచారంలో ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**ప్రజలతోనే ఉన్నాం..ఎల్లప్పుడూ ఉంటాం..**

దండేపల్లి, నవంబర్20: 'మేమెప్పుడూ ప్రజలతోనే ఉన్నామని, మీరు ఆశీర్వదిస్తే ఇకపై కూడా ఉంటానని మంచిర్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు పిలుపునిచ్చారు.దండేపల్లి మండలంలోని చింతపెల్లి గ్రామంలో సోమవారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి ఉన్నది కేవలం అధికార బంధమేనని, బీఆర్ఎస్‌కు ప్రజలకు ఉన్నది పేగు బంధమని అన్నారు. కర్మగాలి కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రాధేయపడుతున్నవారు 55 యేండ్లు అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. రౌడీలు, కబ్జాకోరులను ఈ గడ్డపై నుంచి తరమాలని, బీఆర్ఎస్‌నే గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, లక్షెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



దండేపల్లి : చింతపెల్లిలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

**దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి**
**-యువనాయకులు విజిత్‌రావు**

దండేపల్లి, నవంబర్20 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దివాకర్‌రావు కారు గుర్తుకు ఓటేసీ భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువనాయకులు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు. దండేపల్లి మండలలోని నర్సాపూర్‌లో సోమవారం ఇంటించా ప్రచారం చేశారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన దివాకర్‌రావును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే గులాబీ జెండా ఎగురాలన్నారు. అవినీతి పరులకు ఇక్కడ స్థానం లేదన్నారు. దివాకర్‌రావు కారు గుర్తుకు ఓటేసీ భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.



దండేపల్లి : నర్సాపూర్‌లో ప్రచారం చేస్తున్న విజిత్‌రావు

**గ్రామాల్లో ముమ్మరంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం**

జన్నారం, నవంబర్ 20 : మండలం పొనకల్ పట్టణంలోని అక్కపెల్లిగూడ, కిష్టాపూర్ గ్రామాల్లో పట్టణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, అడెపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను ఓటర్లకు తెలియజేస్తూ కారుగుర్తుకు ఓట్లు వేసి ఇక్క భూక్యా జాన్సన్‌నాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి, మళ్లీ మూడోసారి సీఎంగా కేసీఆర్ చేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి సులువ జనార్దన్, తోకల సురేశ్, రాజునాయక్, రెడ్డి, లెక్కల మల్లయ్య, శ్రీధర్‌రావు, మహేశ్, శ్రీనివాస్, అజయ్, సీదర్ల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జన్నారం : అక్కపెల్లిగూడలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

దండేపల్లి, నవంబర్20: బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను మంచిర్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేశ్, రైతు బంధు సమితి దండేపల్లి మండల డైరెక్టర్ ఇప్ప రమేశ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దివార్‌రావు గెలుపు కోసం విశేషంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ భానుప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గూడెంలో కొనసాగుతున్న కార్తీక సందడి



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, నవంబర్20: దండేపల్లి మండలంలోని గూడెం రమాసహిత ఆలయంలో కార్తీక మాసం కావడంతో సోమవారం సందడి నెలకొంది. గోదవరి నదిలో కార్తీక దీపాలు వదిలి, గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ..

లక్షెట్టిపేట, నవంబర్ 20: లక్షెట్టిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్సులో ఒక ప్రయాణికుడు మర్చిపోయిన బ్యాగ్‌ను అప్పగించి మానవత్వం చాటారు ఆర్టీసీ సిబ్బంది. లక్షెట్టిపేటకు చెందిన పూల వ్యాపారి సాదిక్ సోమవారం కరీంనగర్ నుంచి కుటుంబ సభ్యులతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించాడు. ఇంటికి వెళ్లి చూసుకునే సరికి హ్యాండ్‌బ్యాగ్‌లేకపోవడంతో వెంటనే స్థానిక బస్టాండ్ చేసుకుని గార్డుగా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌ను కలిసి విషయం చెప్పాడు. స్పందించిన గార్డు సాదిక్ వచ్చిన బస్సు తెలుసుకుని కండాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి తన బ్యాగ్‌ను తనకు వచ్చేలా చూసాడు. పోగొట్టుకున్న బ్యాగ్‌లో సుమారు 5 తులాల బంగారంతో పాటు నగదు ఉన్నది. ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని అభినందించి, వారిని సన్మానించాడు.

**BEFORE THE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION TELANGANA AT HYDERABAD**

**FA 727 of 2022 in CC 20 of 2020**

(On the file of District Commission-Adilabad)

Between M/s Reliance General Insurance Co Ltd.

Appellant and

Farhana

Respondent

To,
Farhana W/o Late Mohd Khayyum, Aged 24 yrs, Occ; House hold R/O H. No 41-36, Indira Nagar, Mancherial, Dist Mancherial

The above-named Appellant Insurance Company filed an appeal before the State Commission of Telangana at Hyderabad challenging the order of the Dist Commission Adilabad passed in the above CC. The notice sent to you was returned unserved. Hence the Hon'ble State Commission ordered this paper publication against you. Take notice that the matter is posted to 23rd day of November, 2023 at 10.30 AM for your appearance. If you fail to appear on the said date the matter will be decided against you. Hence fail not.

Issued by the order of the State Commission Hyderabad
19.10.2023

Suri Sravan Kumar
Counsel for Appellant